**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపి సిఆర్డీఏ)**

**కమిషనర్ వారి కార్యాలయము, లెనిన్ సెంటర్, విజయవాడ-520002.**

**పత్రికా ప్రకటన**

**తేదీ: 24.09.2025**

## సిఆర్డిఏ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న రాజధాని యువత

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (APCRDA) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి & శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా జరిగింది.

ఈ మేళాలో మొక్సి ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, పేటీఎం, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్బీఐ కార్డ్స్, LMS కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 450కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళాకు 247 మంది అభ్యర్థులు హాజరు కాగా..జాబ్ మేళాలో 102 మందికి ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు ఆయా కంపెనీల HR విభాగ ప్రతినిధులతో కలసి సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ DCDO బొర్రా శ్రీనివాసరావు గారు ఆఫర్ లెటర్లు అందజేశారు.

కార్యక్రమంలో APSSDC ప్లేస్మెంట్ అధికారి అరుణ కుమారి సిఆర్డిఏ సీనియర్ లైవ్లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్ధవంతంగా నిర్వహించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించడం జరిగింది.

**కమిషనర్ కార్యాలయం,**

**ఏపీ సిఆర్డిఏ.**

ABN ఆంధ్రజ్యోతి

# జాబ్ మేళాలో 102మందికి ఉద్యోగాలు




జాబ్ పొందిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్‌లు అందజేస్తున్న సీఆర్‌డీఏ సోషల్ వెల్‌ఫేర్ అధికారి శ్రీనివాసరావు

తుళ్లూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ సౌజన్యంతో బుధవారం జరిగిన జాబ్ మేళాలో 102 మందికి ఉద్యోగాలు లభించాయి. తుళ్లూరులోని సీఆర్‌డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో జరిగిన ఈ మేళాలో మొక్సీ ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, పేటీఎం, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎస్‌బీఐ కార్డ్స్, ఎల్‌ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 450కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు 247మంది అభ్యర్థులు హాజరు కాగా 102మందికి ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల హెచ్ఆర్ విభాగ ప్రతినిధులతో కలసి సీఆర్‌డీఏ సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ ఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ అధికారి అరుణకుమారి సీఆర్‌డీఏ సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను నిర్వహించారు. ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించారు.

25/09/2025 | Guntur District | Page : 11
Source : https://epaper.andhrajyothy.com